94931 70689 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18




# రాజధాని వార్తలు

Voice of Voiceless




అమరావతి సంపుటి : 3 సంచిక 28, పేజీలు 4 వేల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ ' రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 2- ఆదివారం 8 ఏప్రిల్, 2018

వివరాలు 2లో...



కుల వివక్షపై ఎక్కుపెట్టిన బాణం జగజ్జీవన్‌రామ్

వివరాలు 3లో...



శాంతి, ప్రేమకు ప్రతీక మెదక్ చర్చి

వివరాలు 3లో...



ఆధార్ గడువు జూన్ 30

### ఒంటిమిట్ట ఘటనపై
## చంద్రబాబు సీరియస్



**కడప:** ఒంటిమిట్ట సీతారామ కల్యాణంలో జరిగిన తొక్కిసలాట ఘటనపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. అధికారులపై తీరుపై ముఖ్యమంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ముందస్తు జాగ్రతలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. మరోసారి ఇలా జరగకూడదంటూ టీటీడీ అధికారులను సీఎం మందలించారు. నిన్న ఒంటిమిట్టలో జరిగిన తొక్కిసలాటలో నలుగురు మృతిచెందగా, 100 మందికిపైగా గాయాలయ్యాయి.

## 4, 5 తేదీల్లో విజయవాడలో పవన్ పర్యటన



**హైదరాబాద్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఏప్రిల్ 4, 5 తేదీల్లో విజయవాడలో పర్యటించనున్నారు. తొలిరోజు వామపక్ష పార్టీలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలో రాష్ట్రంలో ప్రస్తుతం చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలు, ప్రజల సమస్యలు తదితర అంశాలపై చర్చించనున్నారు. మరుసటిరోజు కృష్ణా, గుంటూరు జిల్లాల జనసేన కమిటీ నేతలతో పవన్ సమావేశం కానున్నారు. పవన్ పర్యటనకు సంబంధించి జనసేన పార్టీ ఓ ప్రకటన విడుదల చేసింది.

# జగన్ పాదయాత్రతో నగర రాజకీయల్లో పెనుమార్పులు



**రాజధానిప్రతినిధి, విజయవాడ** :జగన్ ప్రజాసంకల్ప యాత్ర నగరంలోకి రానుండగా విజయవాడ రాజకీయ వాతావరణం వేడెక్కనుందని పరిశీలకులు చెప్తున్నారు మాజీఎమ్మెల్యే తెలుగుదేశం నాయకుడు యలమంచిలి రవి ఏప్రిల్ రెండవ వారంలో వైసీపీలో చేరనున్నాడని సన్నిహిత వర్గాలు తెలుపుతున్నాయి. విజయవాడ తూర్పు నియోజకవర్గం అభ్యర్ధిగా ఆయన పోటీచేయనున్నారని వైసీపీ శ్రేణులు చెబుతున్నాయి. అయితే తూర్పునియోజక వర్గ ఇన్‌చార్జిగా ఉన్న బి. భవకుమార్ మరో నాయకుడు వి.వి.ఆర్ చౌదరి కూడా బరిలో ఉన్నారని భోగటా.అనూహ్యంగా మారుతున్న సమీకరణాల్లో విజయవాడ ఆటోమొబైల్ అసోసియేషన్ (ఆటా) అధ్యక్షుడు రాజనాల బిజ్జి కూడా తూర్పునియోజక వర్గం టిక్కెట్ ఆశిస్తున్నారని ఆటా ప్రతినిధులు తెలుపుతున్నారు. ఆటోనగర్ అభివృద్ధితోపాటు పలు సేవాకార్యక్రమాలు చేపట్టిన బాబ్జికే సేటు ఇవ్వాలని అసోషియేస్ వర్గాలు కోరుతున్నారు. చతుర్ముఖ పోటీ ఉండే నేపథ్యంలోవైఎస్సార్ పార్టీ కొతత వివాదాలకు తెరతీయనుందని స్థానికులు చెబుతున్నారు. . టీడీపీ లోకి వెళ్లిన రవికి ఎలా తూర్పు నియోజకవర్గ సీటు ఇస్తారని భవకుమార్, వి.వి.ఆర్. చౌదరి, రాజనాల బాబ్జి ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ సెంట్రల్ నియోజక వర్గంలో అభ్యర్థుల మధ్య వివాదం ప్రజలను విదితమే. రాధా, విష్ణులు తూర్పునియోజక వర్గ టికెట్ కోసం పోటీపడుతున్నారు.

## 'టోల్' బాదుడు షురూ

**న్యూఢిల్లీ :** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహన చోదకులకు ఇక మరో టోల్ బాదుడు తప్పదు. మార్చి31 అర్ధరాత్రి నుంచి అమల్లోకి రానున్న కొత్త టోల్‌చార్జీలు నేపథ్యంలో జాతీయ రహదారులపై డ్రైవింగ్ మరింత భారం కానుంది. జాతీయ రహదారుల అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) టోల్ రేట్లును 5నుంచి 7శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. దీంతో మెజారిటి టోల్ ప్లాజాలపై అన్ని రకాల వాహనాలపై టోల్ చార్జీలు 5శాతం పెరగనున్నాయి. మంత్లీ ప్లాన్‌లో (నెలకు 50 ట్రిప్పులు) ధరలను కూడా నేషనల్ హైవే అథారిటీ పెంచింది. ఫలితంగా నిత్యావసర ధరలు కూడా ఈ మేరకు భగ్గుమనడం ఖాయం.



## జనసేనలో చేరను : లక్ష్మీనారాయణ

**రాజీనామా ఆమోదం తర్వాత... భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తా**



సీబీఐ మాజీ జేడీ లక్ష్మినారాయణ స్వచ్ఛంద పదవీ విరమణకు దరఖాస్తు చేసి జనసేన పార్టీలో చేరబోతున్నారన్న కథనాలు వినిపించడంపై ఆయన స్పందిస్తూ ఈ వార్తలన్నీ అవాస్తవాలని ఆయన కొట్టిపారేశారు. స్వచ్ఛంద పదవీ విరమణ దరఖాస్తును మహారాష్ట్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని, రాజీనామా ఆమోదం పొందిన తర్వాత భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని చెప్పారు. మరోవైపు లక్ష్మినారాయణ గురించి జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఇటీవల మాట్లాడుతూ, ఆయన వస్తే జనసేనలోకి ఆహ్వానిస్తామని చెప్పిన సంగతి తెలిసిందే.


## దేవాలయాల్లోకి ప్లాస్టిక్ కవర్లు,మొబైల్స్ నిషేధం




**తిరువనంతపురం** : ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు పరిధిలోని 1240 దేవాలయాల్లోకి భక్తులు ఏప్రిల్ 1 నుంచి ప్లాస్టిక్ సంచులు, మొబైల్ ఫోన్లు తీసుకురాకుండా నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాటు పూజకు కావాల్సిన ఆయిల్, కర్పూరం, అగర్ బత్తీలను కూడా ప్లాస్టిక్ కవర్లు, బాటిళ్లలో తీసుకురాకుండా నిషేధం విధించారు. ఈ విషయాన్ని ట్రావన్‌కోర్ దేవస్థానం బోర్డు అధ్యక్షుడు పద్మకుమార్ చెప్పారు. వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు విక్రయించకుండా చర్యలు తీసుకోవడంతోపాటు, దేవస్థానం భూముల్లో గుడ్డ సంచుల తయారీకి చిన్న పరిశ్రమలు నెలకొల్పనున్నట్లు పద్మకుమార్ వివరించారు.

# మామిడికి గడ్డుకాలం

- కాపులేక తగ్గనున్న దిగుబడి
- ధర రాక ప్రత్యామ్నాయం వైపు రైతులు
- ఆలస్యంగా ప్రారంభంకా 'నున్న' మార్కెట్
- ఉగాదికి దస్త్రం కూడా పెట్టని వ్యాపారులు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** రాష్ట్రంలో మామిడి సంక్షోభం ప్రారంభమైంది. ఈ ఏడాది మామిడి పూత లేకపోవటం, సీజన్ ఆరంభమైనా నేటికీ ఎక్కడా తోటల్లో మామిడి కాయలు కనిపించని పరిస్థితి నెలకొంది. దీనికితోడు మామిడికి ధర నిర్ణయించే అధికారం ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో ఉండటంతో మార్కెట్‌లో రైతులు దగా పడుతున్నారు. కష్టానికి తగ్గ ప్రతిఫలం రాకపోవటంతో, రైతులు కూడా మామిడి తోటల నిర్వహణపై పెద్దగా దృష్టి సారించటంలేదు. మరోవైపు పదుల సంవత్సరాల క్రితం వేసిన తోటలను రైతులు నరికేసి, ప్రత్యామ్నాయ పంటల వైపు చూస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో నాణ్యమైన మామిడికి కొరత ఏర్పడటంతో ఇతర రాష్ట్రాలతోపాటు విదేశాలకూ ఎగుమతులు క్రమంగా పడిపోతున్నాయి. దిగుబడి ఎక్కువగా ఉన్నపుడు గిట్టుబాటు ధర లేకపోవటం, ధర ఉన్నపుడు కాయలు లేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఈ ఏడాది మామిడికి గడ్డు పరిస్థితులే దర్శనమిస్తున్నాయి. ఏటా ఉగాదికి మామిడికి ప్రసిద్ధి చెందిన కృష్ణాజిల్లా నుంచి సుమారు వెయ్యి టన్నుల వరకు మామిడి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయ్యేది. అలాంటిది అడపా దడపా ఒకటీ రెండు టన్నులకు మించి మామిడి విక్రయాలు జరగలేదంటేనే పండ్ల రారాజుకు ఎంతటి గడ్డుకాలం వచ్చిందో అర్ధం చేసుకోవచ్చు. రాష్ట్రంలో కృష్ణా, ఉభయ గోదావరి, విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు, చిత్తూరు, కడప జిల్లాల్లో సుమారు 3.20 లక్షల హెక్టార్లలో మామిడి తోటలు ఉన్నాయి. గతేడాది గణాంకాల ప్రకారం రాష్ట్రంలో 3.36 లక్షల హెక్టార్లలో తోటలు ఉన్నాయి. ఇక మామిడి దిగుబడి సుమారు 40 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉంది. రాష్ట్రంలో విజయవాడ, గుంటూరు. చిత్తూరు, కడప కేంద్రాల నుంచి ఇతర ప్రాంతాలకు మామిడి ఎగుమతి అవుతోంది. మామిడి దిగుబడిలో ఉత్తరప్రదేశ్ దేశ:లోనే ప్రధమస్థానంలో ఉండగా, రాష్ట్రం రెండో స్థానంలో ఉంది. వాస్తవానికి తోటపరంగా చూస్తే ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉంది. యూపీలో 2.64 లక్షల హెక్టార్లలో మామిడి తోటలుండగా, ఏపీలో 3.20 లక్షల హెకార్టలో తోటలు ఉన్నట్లు ఉద్యానశాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఇదిలావుండగా, ప్రస్తుతం టన్ను బంగినపల్లి ధర రూ.48 వేలుగా ఉంది. ఆయితే కాపు లేకపోవటం, ఉన్న కాయలు కోతకు రాలేదు. తమ కాయలు మార్కెట్‌కు వచ్చేంత వరకు ఇదే ధర

- మిగతా 2 లో






డీబీ ఇండియా ప్రైడ్ అవార్డ్స్ కార్యక్రమంలో ప్లాటినం కేటగిరిలో ఇండియా ప్రైడ్ అవార్డును గెల్చుకున్న 'స్పాన్' కమ్యూనికేషన్ సంస్థ ఛీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సంజీవ్‌కు అవార్డును ప్రదానం చేస్తున్న కేంద్రమంత్రి ధర్మేంద ప్రదాన్, (పెట్రోలియం, వృత్తి నైపుణ్యం, అభివృద్ధి), ముఖ్యమంత్రి శివ్‌రాజ్ చౌహాన్



## స్వచ్ఛభారత్‌కు లయన్స్ క్లబ్ చేయూత


**విజయవాడ :** లయన్స్ క్లబ్ విజయవాడ సంగమం ఆద్వర్యంలో స్వచ్ఛభారత్-స్వచ్ఛ విజయవాడ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తడి, పొడి చెత్తకుండీలు, విజయవాడ పరిసర ప్రాంత పాఠశాలకు ఒక్కొక్కదానికి 4 మొక్కల చొప్పున 100కు పైగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగర మున్సిపల్ కమిషనర్ జె. శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు వైసీపీ ఫ్లోర్ లీడర్ బండి పున్యశీల లయన్స్‌గవర్నర్ సాయిప్రసాద్, సంగమం సభ్యులు పాల్గొన్నారని లయన్ టి.వి .కె.ఎస్ శాస్త్రి తెలిపారు.






# కుల వివక్షపై ఎక్కుపెట్టిన బాణం జగజ్జీవన్‌రామ్

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త,దళిత నేత జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5న బీహార్‌లోని షాబాద్ జిల్లాలోని చాందా గ్రామంలో శిబిరాం, బసంతీదేవిలకు జన్మించారు. వీరిది దళిత కుటుంబం కావడంతో నాటి కుల సమాజపు అవమానాల్ని చవిచూశారు. నాటి అంటరాని తనమే జగ్జీవన్ రామ్‌ను సమతావాదిగా మార్చింది. 1930లో జరిగిన సత్యాగ్రహోద్యమంలో పాల్గొని లాఠీ దెబ్బలు తిన్నారు. ఒకవైపు "కులం' అణిచివేతను అధిగమిస్తూనే భారత స్వాతంత్ర్య పోరాటంలో మొక్కవోని ధైర్యాన్ని ప్రదర్శించి నాటి జాతీయ నాయకుల్ని సైతం సంభ్రమాశ్చర్యాలకు గురి చేశారు. ఊరికి దూరంగా నెట్టివేయబడ్డ వాడల నుండి ఆత్మవిశ్వాసమనే ఆయుధంతో "కులం' పొరల్ని ఛేదించుకుంటూ రాజకీయాలలో అంచలంచలుగా ఎదిగారు. 1935లో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన పాలనాధికార అవకాశాన్ని, అందిపుచ్చుకొని 27 ఏళ్ల వయసులోనే బీహార్ శాసనమండలి సభ్యునిగా తన రాజకీయ జీవితాన్ని ఆరంభించి శాసనమండలి సభ్యునిగా, కేంద్రంలో వ్యవసాయ శాఖామంత్రిగా ఆహార శాఖామంత్రిగా, కార్మిక శాఖామంత్రిగా, ఉపాధి పునరావాస మంత్రిగా, రవాణా మంత్రిగా, తంతితపాలా, రైల్వే శాఖా మంత్రిగా



భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారు. అయితే కుల సమీకరణకారణంగా ఆయనకు అన్ని అర్హతలు ఉన్నా ప్రధాని పదవిరాకుండా అగ్రవర్ణాలు ఆయనను అడ్డుకొని ఒక దళితుడు ప్రధాని కాకుండా చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ పదవికి దగ్గరగా వచ్చిన ఒక్క దళితుడు కూడా లేడు. మహా అయితే రబ్బరు స్టాంపుగా ఉండే దళితులను రాష్ట్రపతిగా రెండు సార్లు చేసిన ఆధిపత్యవర్ణాలు ప్రధాని పీఠానికి మాత్రం బడుగు, బలహీన వర్గాలను ఆ ఛాయలకు రాకుండా చూడటంలో గత 70 ఏళ్లనుంచి కృతకృత్యులవుతూనే ఉన్నారు.

ఇంకా కేబినెట్ హోదాల్లో పనిచేసి ఆ పదవులకే వన్నెతెచ్చిన జగ్జీవన్ రామ్ అఖండ భారతదేశానికి తొలి దళిత ఉపప్రధానిగా నిజాయితీ, అంకితభావ సేవా తత్పరతలే కవచాలుగా చేసుకొని ఆదర్శప్రాయుడయ్యారు.

విద్యావేత్తగా, మచ్చలేని నిస్వార్ధ నాయకునిగా, కరవు కోరల్లో చిక్కిన భారతావనిని వ్యవసాయ మంత్రిగా హరిత విప్లవాన్ని సాకారం చేసి భారత ఆహార గిడ్డంగుల నేర్పరిచిన భారత దార్శనీకునిగా, బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా అడుగులు వేసిన రైల్వేమంత్రిగా, కయ్యానికి కాలుదువ్విన శత్రువును మట్టికరిపించి ధీరోధాత్తుడు.


ప్రత్యర్థులతో సైతం ఔరా అన్పించుకోగల్గిన రాజనీతజ్ఞత, తర్కం, విషయ పరిజ్ఞానం ఆయన సొంతం. చట్టసభలకు మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన బాబూ జగ్జీవన్‌రామ్ మౌనం కూడా ఒక్కోసారి ఎదుటివారిని ఆలోచింపచేసింది. అనర్గళ వాక్పటిమతో, అంబేద్కర్ సమకాలికుడుగా (16 సంవత్సరాల తేడాతో) దళిత హక్కుల పరిరక్షణలో భుజం కలిపి తనదైన కోణంలో దళితోద్ధారకుడుగా పేరొందిన జగ్జీవన్‌రాం ఎవ్వరికీ తలవంచని వ్యక్తిత్వంతో చివరికంటా నిలిచాడు. ఇందిరాగాంధీకీ, కాంగ్రెస్‌కు విధేయుడైనప్పటికీ ఏనాడు తలవంచలేదు. తన పదునైన విమర్శలను ఇందిరాగాంధీపై సైతం ఎక్కుపెట్టిన జగ్జీవన్‌రామ్ ఆనాడే "ఆత్మగౌరవం'తో తిరుగులేని ధిక్కారాన్ని



ప్రదర్శించారు. వ్యంగ్యంతో కూడిన చమత్కారం ఆయన ప్రసంగాలకు రత్నాలద్దినట్టుంటాయన్న నెహ్రూ మాటలు అక్షర సత్యం. దళితులు జనజీవన స్రవంతికి దూరం కావడానికి ఇష్టపడని జగ్జీవన్‌రామ్ సమానత్వం కోసం చివరికంటా పోరాడిన యోధుడుగా చరిత్రలో నిలిచిపోయారు. ప్రజలమధ్య, ప్రజల కొరకు సేవ చేసిన ఆయన "1986 జూలై 6'న ప్రజలకు శాశ్వతంగా దూరమయ్యారు.



రాయపూడిలో మంచి శుక్రవారం, ఈస్టర్ పండుగను క్రైస్తవులంతా భక్తి శ్రద్ధలతో ఘనంగాజరుపుకున్నారు




ప్రియతముల సమాధుల వద్ద కొవ్వొత్తులు వెలిగిస్తున్న దృశ్యం

## రాజధాని వార్తలు

కలం

## రామాయణంలో పిడకల వేట

రాష్ట్ర విభజన సమయంలో పార్లమెంటులో ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నదే ప్రజల ఆకాంక్ష. అందుకు ప్రజాప్రతినిధులు సమైఖ్యంగా కృషి చేయాలని కోరుతున్నారు. పార్లమెంటులో మార్చి 16న టీడీపీ, వైసీపీలు వేర్వేరుగా అవిశ్వాస తీర్మానం పార్లమెంటులో ప్రవేశపెట్టగా, రాష్ట్ర ప్రజలంతా దీనిపై ఎప్పుడు చర్చచేపడతారా అని రెండుమూడు రోజులపాటు ఉత్కంఠంగా చూశారు. తెలంగాణ టీఆర్ఎస్, సభ్యులు, తమిళనాడుకు చెందిన ఏఐడీఎంకేలు వెల్‌లోకి దూసుకెళ్లి స్పీకర్ సుమిత్రామహాజన్‌ను సభ నిర్వహించకుండా అడ్డుకుంటుండంతోపాటు ప్రతిరోజు సభ వాయిదా పడటం ప్రహసనంగా మారడం ఆంధ్రులను ఉస్సూరుమనిపించింది. అవిశ్వాస తీర్మానం ద్వారా రాష్ట్రానికి కేంద్రం చేసిన నమ్మక ద్రోహాన్ని దేశానికి తెలిచేయాలన్నది ప్రజల కోరిక. అయితే రాష్ట్రానికి చెందిన రెండు పార్టీలు ఇతర పార్టీలను మరీముఖ్యంగా టీఆర్ఎస్, ఏఐడీఎంకేలను నియంత్రించడంలో ఘోరంగా విఫలమయ్యాయి. రాష్ట్ర ప్రజలంతా ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరగడంపై అవిశ్వాస తీర్మానం పెట్టి లోక్‌సభలో చర్చ నిర్వహిస్తారని ఎదురుచూస్తున్న సమయంలో ప్రతిపక్ష రాజ్యసభ సభ్యుడు ప్రధాని మోడీ కాళ్లపై పడ్డారని తెలుగుదేశం సభ్యులు నానాయాగీ చేయడం రాష్ట్ర ప్రజలను అసహానానికి గురిచేసిందనడంలో సందేహం లేదు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పావులు కదపాల్సి ఉండగా, రాష్ట్ర లోక్, రాజ్యసభ సభ్యులు ఒకరిపై ఒకరు బురద జల్లుకోవడం రామాయణంలో పిడకల వేటను గుర్తుకు తెస్తోంది. విభజన సమయంలో 111 మంది సభ్యులు పోడియం, వెల్‌ల్లోకి దూసుకు వెళ్లినా జాతీయపార్టీలు విభజనను చేయగా, ప్రస్తుతం 50 మంది సభ్యులుకూడా లేని వెల్‌లో లేకపోయినా సభను వాయిదా వేయడం, అవిశ్వాస తీర్మానంపై చర్చచేపట్టక పోవడం బాధాకరం. ప్రజాప్రతినిధులు తమ అసెంబ్లీ, లేదా ఎగువ, దిగువ సభల్లో సమస్యలపై చర్చించి, పరిష్కరిస్తారని ఎంతో ఆశగా చూస్తున్నవారికి సమావేశల పేరుతో కోట్లరూపాయలు తగలేసి తమగురించి ఒక్కమాట కూడా మాట్లాడకపోవడం ఎంతో ఆవేదన కలిస్తోంది.ఇలాంటి వారికా ఓట్లు వేసిందని మథన పడుతున్నారు. ఇదే సమయంలో స్పీకర్ సభను అడ్డుకుంటున్న వారిని బలవంతంగా మార్షల్స్‌తో అయినా బయటకు పంపి సభను జరపాల్సి ఉండగా వాయిదా వేస్తూ పోవడం ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేయడమేనని చెప్పక తప్పదు. స్వాతంత్ర్యం తర్వాత ప్రభుత్వాలు మారుతున్నాయి తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన ఎన్నికల హామీలను నెరవేర్చడం.రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించడం,సమాఖ్య విధానాలను పరిరక్షించడం వంటి వాటికి ప్రాధాన్యం ఇవ్వాలని దేశవాసులు కోరుకుంటున్నారు. రేడియోల్లో మన్‌కీబాత్‌లు కాదు.. పార్లమెంటుల్లో చర్చలు చేపట్టాలని రాజనీతిజ్ఞులు ఆక్రోషిస్తున్నారు. మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం షిల్లాంగ్‌లో ఐఐఎం విద్యార్థులతో ఈ విషయంపై చర్చించి, పరిష్కారాన్ని కోరాలని అనుకున్నప్పటికీ ఆ ప్రశ్న వేయకుండానే గుండెపోటుతో కుప్పకూలి మృతిచెందడం, ఆ విషయన్ని ఇప్పటికీ ఎవరూ పట్టించుకోక పోవడం దేశప్రజల పాలిటి శాపంగా మారింది.




## చిత్రహింసలు అనుభవించాం: సోము వీర్రాజు

**ఇంకొంత కాలం టీడీపీతో ఉంటే.. ఆత్మహత్యే శరణ్యం అయి ఉండేది**



తెలుగుదేశం పార్టీ మద్దతు వల్ల తాము చిత్రహింసలను అనుభవించామని బీజేపీ ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. ఇంకొంత కాలం టీడీపీ మద్దతు కొనసాగి ఉంటే... తమకు ఆత్మహత్యే శరణ్యం అయి ఉండేదని చెప్పారు. రాయలసీమపై ముఖ్యమంత్రి చంద్రబాబు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నారని తెలిపారు. కడపలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్టును రాష్ట్ర నిధులతోనే పూర్తి చేస్తామని టీడీపీ నేతలు అంటున్నారని... పెండింగ్ లో ఉన్న ఇతర ప్రాజెక్టులను కూడా రాష్ట్ర నిధులతోనే పూర్తి చేయాలని అన్నారు. కడపలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన నిధులతో ఎలాంటి అభివృద్ధి చేశారో చూపించాలని డిమాండ్ చేశారు.

## ఈ మార్పులన్నీ నేటినుంచే!




కొత్త ఆర్థిక సంవత్సరం.. కొంగొత్త అవకాశాలతో పాటు కొన్ని భారాలను కూడా మోసుకురానుంది. షేర్ల లావాదేవీలపై దీర్ఘకాల లాభాల పన్ను పడనుండగా, కార్పొరేట్ పన్ను తగ్గనుంది. వయో వృద్ధులకు లభించే వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపు పరిమితి పెరగనుండగా, వేతన జీవులకు రవాణా భత్యం, వైద్య ఖర్చుల తిరిగి చెల్లింపు స్థానంలో స్టాండర్డ్ డిడక్షన్ ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచి ఇవన్నీ అమల్లోకి రానున్నాయి.

- **షేర్ల అమ్మకాలపై రూ.లక్షకు మించి లాభం వస్తే 10 శాతం పన్ను**

షేర్లను కొనుగోలు చేసి, ఏడాదిలోపు విక్రయించినపుడు, లాభాలు ఆర్జిస్తే, మూలధన లాభ పన్ను 15 శాతం అమలవుతోంది. అదే ఏడాది-అంతకంటే ఎక్కువ కాలం అట్టేపెట్టుకుని, విక్రయించుకున్నపుడు లాభాలొచ్చినా, గత 14 ఏళ్లుగా దీర్ఘకాల మూలధన లాభాల పన్ను (ఎల్‌టీసీజీ) విధించడం లేదు. 2018-19 నుంచి ఈ మినహాయింపు ఉండదు. ఏడాది-అంతకంటే ఎక్కువ కాలం ఉంచుకుని, విక్రయించినపుడు రూ.లక్ష కంటే ఎక్కువ లాభం వస్తే 10 శాతం పన్ను కట్టాల్సిందే. ఫిబ్రవరి 1న ఈ నిబంధన ప్రతిపాదించారు కనుక, జనవరి 31 వరకు పెరిగిన షేరు విలువ వల్ల కలిగే లాభంపై పన్నుండదు. ఇది మదుపుదార్లకు ఊరట కలిగి స్తుంది. సెక్యూరిటీల లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) కొనసాగనుంది.

- **రూ.250 కోట్ల వరకు టర్నోవర్ ఉంటే, 25 శాతం కార్పొరేట్ పన్ను**

దేశంలో పన్ను రిటర్నులు సమర్పించే కంపెనీల్లో సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి లోనివే 99 శాతం ఉంటాయి. వీటికి ఊరట కలిగించేలా కార్పొరేట్ పన్ను, కొత్త ఆర్థిక సంవత్సరంలో తగ్గనుంది. 2016-17లో రూ.250 కోట్ల వరకు టర్నోవర్ ఉన్న సంస్థలకు కార్పొరేట్ పన్ను 25 శాతం కానుంది. కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 25 శాతానికి తగ్గిస్తామని 2015లో ఆర్థిక మంత్రి ఇచ్చిన హామీ అమల్లోకి వస్తోంది.

## వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా జలీల్‌ఖాన్

**ఎనిమిది మంది సభ్యులతో బాధ్యతలు స్వీకారం**

**రాజధాని ప్రతినిధి, విజయవాడ :** వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పదవీ బాధ్యతలు చేపట్టారు. వన్‌టౌన్‌లోని ఇందాద్‌ఘర్ భవనంలో ఆయన ఎనిమిది మంది సభ్యులతో కలిసి బాధ్యతలను స్వీకరించారు. రాష్ట్ర విభజనానంతరం ఏర్పడిన నవ్యాంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా వక్ఫ్‌బోర్డు నియామకం జరిగింది. తొలి చైర్మన్‌గా జలీల్‌ఖాన్ నియమితులు కావడంతో ఆయన వర్గీయుల్లో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. చైర్మన్ పదవిని గత ఏడాది జూలై 9న రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జలీల్‌ఖాన్ విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు ఆస్తులు, స్థలాల పరిరక్షణకు నూతన విధానాన్ని ప్రవేశపెడతామన్నారు. తెలుగుదేశం పార్టీ ముస్లీం మైనార్టీ సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. వక్ఫ్‌బోర్డుకు రాష్ట్ర ప్రభుత్వం వందకోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని కోరతానని తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలు సమర్థవంతంగా నెరవేర్చి రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తింపు తెస్తానన్నారు. రాష్ట్రంలో వైసీపీ అధినేత జగన్ అవకాశవాద రాజకీయాలకు పాల్పడుతూ కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని తిట్టేందుకే పరిమితమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు షేక్. ఖాజా, కెకె శార్వానీ, షాహిద్‌బేగం, పర్వీన్‌తాజ్, అమీర్‌బాబు, కెఎం.సైపుల్లా, ఐఎఎస్ అధికారి ఇంతియాజ్ పాల్గొన్నారు.

**టీడీపీ మైనార్టీ నేతల్లో అసంతృప్తి :** వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా జలీల్‌ఖాన్‌ను ఏకగ్రీవంగా ఎనుకున్న తరువాత కడపకు చెందిన డైరెక్టర్ అమీర్‌బాబు అసంతృప్తితో సభ నుంచి లేచి వెళ్లిపోయారు. ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి ని కలిసి డైరెక్టర్ పదవీకి రాజీనామా లేఖను అందజేసి వెళ్లిపోయి నట్లు తెలిసింది. చైర్మన్ పదవి తనకు ఇవ్వకుండా జలీల్‌ఖాన్‌కు అప్పగించడంపై అసంతృప్తిగా



ఉన్నట్లు తెలిసింది. 25 సంవత్సరాలు నుంచి తెలుగుదేశం పార్టీని నమ్ముకుని ఉంటే వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవి ఇవ్వకుండా మోసం చేశారని ఆయన ఆరోపించారు.


## జలీల్‌ఖాన్ ఎంపికతో సీనియర్ నేతల మనస్తాపం

**వక్ఫ్‌బోర్డు డైరెక్టర్లుగా అమీర్,సైపుల్లాలు రాజీనామా**

**రాజధాని ప్రతినిధి,కడప/ అనంతపురం :** వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవికి జలీల్ ఖాన్‌ను ఎంపికచేయడంపై వక్ఫ్‌బోర్డు డైరెక్టర్లు అమీర్ , సైపుల్లాలు నిరసన వ్యక్తం చేశారు. 25 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీకీ సేవలందిసున్నా పార్టీ ప్రాధాన్యత ఇవ్వలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. 4 సార్లు రాష్ట్ర పార్టీసెల్ అధ్యక్షునిగా ఉన్నా వక్ఫ్‌బోర్డు చైర్మన్ పదవి ఇవ్వకపోవటపై ఆయన మనస్తాపం చేందారు. 3 నియోజక వర్గాల ఇన్‌చార్జ్‌గా (సింగన మల్లి, తాడిప్రతి గుంతకల్) టీడీపీ కి అంకితభావంతో పనిచేశానని, కడపజిల్లా ఉపాధ్యక్షునిగా, అధ్యక్షునిగా, కడప మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్‌గా, ఆంధ్రప్రదేశ్ కార్యనిర్వాహక అధికారిగా, మండల రెవెన్యూడివిజన్ ఇన్‌చార్జిగా అత్యంత క్రమశిక్షణతో పనిచేసానన్నారు. ఉమ్మడి ఆంధ్రరాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్ష పదవిలో సేవలందించానన్నారు. తెలంగాణాలో మైనార్టీ సెల్ అధ్యక్షునిగా ఉన్న అలీని ఎమ్మెల్సీఇచ్చి ఉపముఖ్యమంత్రి పదవిని ఇచ్చారని తనకు మాత్రం డైరెక్టర్ పదవి ఇవ్వటం దారుణమని వాపోయారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులను విజయం సాధించడానికి ఎంతో కృషిచేశానని తనకు వక్ఫ్‌బోర్డు



పదవి ఇవ్వక పోయినా కడప నియోజక వర్గంలో ఎమ్మెల్సీ టిక్కెట్టు ఇవ్వవని ముఖ్యమంత్రిని కోరానన్నారు. ముఖ్యమంత్రి చర్చించి నిర్ణయం తీసుకుంటామని మోసంచేశారన్నారు. 80 వేల ఓట్లు ఉన్న కడప నియోజక వర్గంలో 25 ఏళ్లనుంచి ముస్లింమైనార్టీ అభ్యర్థిగెలుస్తున్నారన్నారు. వక్ఫ్ ఆస్తులను కాపాడాలని నూతనంగా ఎన్నికైన జలీల్‌ఖన్‌ను ప్రత్రికా ముఖ్యంగా అభ్యర్థిస్తున్నానది రాజధాని పత్రికకు తెలిపారు.



1983 నుంచి తెలుగుదేశం పార్టీతో ఉండి ప్రజలకు సేవలందిస్తునానని, డి. నారాయణ స్వామి (రిటైర్ట్ న్యాయమూర్తి) అభ్యర్థిగా ఉన్నపుడు చీఫ్ ఎలక్షన్ అధికారిగా ఉన్నానన్నారు. 1987 లో అనంతపురం మున్సిపల్ కౌన్సిలర్, వైస్ చైర్మన్ గాను సేవలందించానని 1989లో స్వల్ప తేడాతో ఎమ్మెల్యేగా ఓడిపోయనని 1994లో పార్టీ ఇన్‌చార్జిగాను సభ్యునిగా పనిచేశాన్నారు. 1996 లో రాజ్యసభ సభ్యునిగా ఎన్నికై వివాదరహితుడిగా పనిచేసానన్నారు. 2004 లో తన కుమారుడు ఎంఎల్ఏగా పోటీచేసినా ఓడిపోయరన్నారు. 16 సంవత్సరాల నుంచి ఏ పదవునివ్వక పోయినా పార్టీనే నమ్ముకుని ఉన్నామని, ఇకమీదట కూడా పార్టీమారబోమని స్పష్టం చేశారు. వక్ఫ్‌బోర్డు డైరెక్టరు పదవికంటె ఉన్నతమై న పదవులు అత్యంత క్రమశికణతో పని చేశానన్నారు.జలీల్‌ఖాన్ హాయంలో వక్ఫ్‌బోర్డు ఆస్తుల నిర్వహణ, సంరక్షణకు కాలమే సమాధానం చెప్పాలని ఆయన రాజధాని వార్తలకు తెలిపారు. ఇప్పటికీ చంద్రబాబు మాకున్యాయం చేస్తారని నమ్మతున్నామని వెల్లడించారు.

## మామిడికి గడ్డుకాలం

మొదటి పేజీ తరువాయి

ఉండకపోవచ్చని రైతులు చెబుతున్నారు. అన్ని పంటలకు ధరను నిర్ణయించే ప్రభుత్వం, మామిడి విషయంలో మాత్రం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవటం వల్లే తాము నష్టపోతున్నామని వారు వాపోతున్నారు.

**నున్న మార్కెట్ కుదేల్**

విజయవాడ సమీపంలోని నున్నలో ఉన్న ఆసియాలోనే పెద్దదైన మామిడి మార్కెట్ కుదేలవుతోంది. ఏటా మార్కెట్‌లో వ్యాపారం తగ్గిపోతుండగా, వ్యాపారులు కూడా ప్రత్యామ్నాయం చూసుకుంటున్నారు. సుమారు 23.50 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న మార్కెట్‌లో 85 మంది వ్యాపారులు ఉన్నారు. వారిలో గత సంవత్సరం 50 మందే షాపులను ఓపెన్ చేయగా, ఈఏడాది 25 మంది కూడా వ్యాపారం చేసే అవకాశాలు కనిపించటంలేదు.గతంలో మార్కెట్ నుంచి ఏటా 30 వేల టన్నుల మామిడి మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్ తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. అలాగే రైతులు నేరుగా పూణే, ముంబై, చెన్నై, నాగపూర్ ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ధర విషయంలో రైతులకు అన్యాయం జరుగుతుండటంతో నున్న మార్కెట్ నుంచి మామిడి ఎగుమతి క్రమంగా పడిపోతున్నాయి. గత సీజన్‌లో 25 వేల టన్నుల మేర ఎగుమతులు జరగ్గా, సుమారు రూ.40 కోట్ల వ్యాపార లావాదేవీలు జరిగాయి. 2010నుంచి 2012 వరకు నున్న మార్కెట్‌లో సుమారు రూ.200 కోట్ల విలువైన మామిడి లావాదేవీలు జరగ్గా, 2016కు అది రూ.50 కోట్లకు పడిపోయింది. కాపు సరిగా లేకపోవటంతో ఈ ఏడాది వ్యాపారం మరింత మందగించే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు. కృష్ణా, ఖమ్మం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో లోకల్ మండీలను ఏర్పాటు చేయటం వల్ల కూడా మామిడి మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోందని వ్యాపారులు చెబుతున్నారు. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే బయ్యర్లు నేరుగా అక్కడకే వెళ్లి కాయలను కొనుగోలు చేస్తున్నారు. మార్కెట్‌లో కమీషన్ గోలను తాళలేక రైతులు కూడా స్థానికంగా ఉన్న మార్కెట్‌లోనే కాయలను విక్రయిస్తుండటంతో మార్కెట్ ఈ ఏడాది నెల రోజుల ఆలస్యంగా ఆరంభమయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఉగాదికి వ్యాపారులు కనీసం దస్త్రం కూడా పెట్టకపోవటం గమనార్హం.

**విదేశీ ఎగుమతులు నిల్**

ఒకపుడు భారీగా విదేశాలకు మామిడికాయలు ఎగుమతవ్వగా, ఇప్పుడు అవి జీరోస్థాయికి చేరాయి. విజయవాడ సమీపంలోని గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ అవరణలో విదేశాలకు ఎగుమతి చేసేందుకు అనువైన సౌకర్యాలు ఉన్నప్పటికీ, నాణ్యతలేని కాయలు వల్ల విదేశాల్లో డిమాండు గణనీయంగా పడిపోయింది. విజయవాడ నుంచి హాంకాంగ్, మలేషియా, దుబాయ్, ఖతార్, లండన్, కువైట్ తదితర దేశాలకు 50 వేల టన్నుల వరకు మామిడి ఎగుమతి అయ్యేది. అలాంటిది దశాబ్ధకాలంగా ఒక్కకంటే ఒక్క టన్ను కూడా మామిడి ఎగుమతులు జరగటంలేదు. వ్యాపారులు కొందరు చెన్నై ఎయిర్‌పోర్టు నుంచి మామిడిని ఎగుమతి చేస్తున్నట్లు మార్కెటింగ్‌శాఖ అధికారులు చెబుతున్నారు. గతంలో ఎయిర్‌పోర్టు సౌకర్యం లేకపోవటంతో వ్యాపారులు విదేశీ ఎగుమతులపై దృష్టి సారించలేదు. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి కార్గో సర్వీసులు అందుబాటులోకి రానున్నందున మామిడి ఎగుమతులపై దృష్టి సారిస్తే తప్ప రాష్ట్రంలో కాయలకు మంచి ధర లభించని పరిస్థితి నెలకొంది.

# శాంతి, ప్రేమకు ప్రతీక మెదక్ చర్చి

**పేదలు,బలహీన వర్గాల పట్ల ఎంతో ఉదారంగా ప్రవర్తించే క్రైస్తవ మిషనరీలు ప్రజలకు అవసరమైన బడి,గుడి,ఆసుపత్రుల నిర్మాణాలకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చేవారు. తెలంగాణాలోని మెదక్‌లో తీవ్ర కరువు ఏర్పడినప్పుడు ఆప్రాంత ప్రజలకు అన్నంపెట్టేందుకు 'రెవరెండ్ చార్లెస్ వాకర్ ప్రోస్నేట్ ఈ చర్చిని కట్టించారు. దాన్ని అక్కడ అందరూ 'మెతుకు' చర్చి అనేవారు. కాలక్రమేణా అది మెదక్ చర్చిగా రూపొందింది.**



**హైదరాబాద్ :** తరాలు కాలగర్భంలో కలిసిపోతున్నా పరమత సహనాన్ని చాటుతూ శాంతికి, ప్రేమకు ప్రతీకగా నిలిచిన ఆధ్యాత్మిక కట్టడం మెదక్ చర్చి, అల్లంత దూరం నుంచి గాంభీర్యంగా కనిపించే మినార్, కరుణామయుడే ప్రేమగా తన మందిరానికి పిలుస్తన్నాడనిపించే మెదక్ చర్చిలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతాయి. నాలుగు గోపురాలతో 173 అడుగుల ఎత్తైన గోపురం కలిగి తెల్లని గ్రానైట్ రాళ్ళతో నిర్మించబడిన ఈ కట్టడం అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం వెలసిన దేవాలయం, మొదటి ప్రపంచయుద్ధ కాలంలో లండన్‌కు చెందిన రెవరెండ్. చార్లెస్ వాకర్ ప్రోస్నేట్ అనే మతగురువు మెదక్ ప్రాంతానికి వచ్చినప్పుడు ఈ ప్రాంతమంతా కరువు కాటకాలు, అనారోగ్యాలతో అలమటిస్తోంది. ఇక్కడి వారికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో చర్చి నిర్మాణానికి ప్రోస్నేట్ పూనుకున్నాడు 'పనికి ఆహార పథకం' ప్రవేశపెట్టి గ్రామస్తులు ఎవరైతే చర్చి నిర్మాణంలో పాల్గొంటారో వారికి ఆహారం ఇవ్వబడుతుందని ప్రకటించి చర్చి నిర్మాణంలో అందరూ పాలుపంచుకునేలా చేశారు అలా మొదలైన చర్చినిర్మాణం 1914 నుంచి 1924 వరకు పదేళ్లపాటు కొనసాగింది. ఇటలీ దేశస్తులతో పాటు భారత దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నిర్మాణ రంగ నిపుణులు,అధికారులు చర్చిని అత్యంతసుందరంగా రూపుదిద్దారు. వేల మంది కార్మికులు 10 సంవత్సరాల పాటు... అత్యద్భుతమైన చర్చిని నిర్మించారు. కావలసిన నిధులను ఇంగ్లాండ్ నుంచే ప్రోస్నేట్ విరాళాలుగా సేకరించాడు. అప్పటిలో చర్చి నిర్మాణానికి ఖర్చుయినది కేవలం రూ 14 లక్షలు మాత్రమే. అలా మహోన్నత ఉద్దేశంతో, శ్రమజీవుల చెమట నుంచి పుట్టిందే మెదక్ చర్చ్. ప్రపంచంలో వాటికన్ చర్చి తరువాత, అతి పెద్దదైన ఈ చర్చి వాస్తుశిల్పి ఎడ్వర్డ్ హార్డింగ్, పూర్తిగా కట్టబడిన ఈ చర్చికి బ్రిటన్ నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసిన 6 వేర్వేరు రంగుల మొజాయిక్ టైల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ చర్చికి చెందిన గచ్చు పనిని ఇటలీ తాపీ పనివారి ద్వారా చేయించారు. పాలరాతిని ఇటలీ తాపీ నుండి తెప్పించారు. గోతిక్ పునది జ్జీవన తరహాలో కట్టిన ఈ చర్చికి 100 అడుగుల వెడల్పు 200 అడుగుల పోడవు ఉన్న కెథడ్రల్ ఉంది. అతి పెద్దగా ఉండే ఈ కెథడెల్‌లో ఒకేసారి 5,000 మంది ప్రార్ధన చేసుకోవచ్చు ఇంగ్లాడ్ నుంచి ప్రత్యేకంగా దిగుమతి చేసుకున్న అధ్యాలపై క్రీస్తు జీవన విధానం తెలియజేసే ఆంధ్ర అందమైన అక్షరాలతో ఇంగ్లీషు, తెలుగు, హిందీ భాషలో ముద్రించి ఉంటుంది. మోదట వాక్యాలు హిందీలో లేవు.

తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సోదరి, విజయలక్ష్మి పండిట్ ఈ చర్చిని సందర్శిం చినప్పుడు,జాతీయభష అయిన హిందీలో రాయించారు. కుడివైపు క్రీస్తు జననం. ఎడమవైపు వేసిన దృశ్యం. ముందు భాగంలో యేసు పునరుద్ధరణం చిత్రాలు అద్భుతంగా దర్శినమిస్తాయి. సూర్యకిరణాలు తాకగానే ఈ చిత్రలు మరింత ప్రకాశవంతంగా వెలుగుతుండటం ఈ చర్చి ప్రత్యేకత పూర్తిగా రాళ్లురంగుసున్నాన్ని ఉపయోగించి నిర్మించిన ఈ చర్చిలో ప్రతీ అడుగు ఒక కళాఖండమే......బీములు లేకుండా రెండు అంతస్తులతో విశాలమైన ప్రార్థన మందిరాన్ని, 175 అడుగుల ఎత్తైన శిఖరాన్ని నిర్మించడం నాటి పనితనానికి నిదర్శనం, చారిత్రక కట్టడంగాను, అధ్యాత్మిక కేంద్రంగాను ప్రఖ్మాతిగాంచిన మెదక్ చర్చిను చూసేందుకు దేశవిదేశాల నుంచి పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. క్రిస్మస్ సందర్భంగా ఈ చర్చి విద్యుత్‌కాంతులతో మరింత శోభయమానంగా ఉండటంతో పర్యాటకుల సంఖ్య మరింత ఎక్కువగా ఉంటుంది. క్రైస్తవులే కాకుండా మిగతా మతాలవారు క్రిస్మస్ పర్వదినాల్లో ఈ చర్చికి వచ్చి ప్రార్థనల్లో పాల్గొనడం పరమతసహానానికి ఓ నిదర్శనం.

## కాలమ్

### ఒక స్కూల్లో చిన్న పిల్లవాడు

ఒక స్కూల్లో చిన్న పిల్లవాడు భోజనసమయంలో తన మిత్రులతో పాటు తాను తెచ్చుకున్న ఆహారాన్ని తినేవాడు. ఆ అబ్బాయి తాను తెచ్చుకున్న అన్నాన్ని ఒక్క మెతుకు కూడా క్రింద పడకుండా, పదార్థాలను వృథా చేయకుండా తినేవాడు.

అతని స్నేహితుల్లో చాలా మంది ఇంటి నుండి తెచ్చుకున్న అన్నాన్ని సరిగ్గ తినకుండా, క్రింద పైన వేసుకుంటూ తినేవారు.

మరికొందరైతే గొడవపడుతూ కోపంతో ఆహారాన్ని విసిరిపారేస్తుంటారు.

కానీ ఈ అబ్బాయి మాత్రం ఒక్క మెతుకు కూడా పారేయకుండా తినేవాడు.

ఒకవేళ తాను తెచ్చుకున్న బాక్స్ కు ఎక్కడైనా రెండు మెతుకులు అతుక్కుని ఉన్నాకూడా వాటిని కూడా తినేవాడు. అది చూసి మిగతా పిల్లలు ఈ అబ్బాయిని ఎగతాళి చేసేవారు. " అరే! వీడొక తిండిపోతు రా! ఒక్కమెతుకు కూడా వదలకుండా తింటాడు" అని ఎగతాళి చేసినా ఈ అబ్బాయి పట్టించుకునేవాడు కాదు.

ఈ అబ్బాయి స్నేహితుడు ఇవన్నీ రోజూ గమనిస్తూ ఉండేవాడు,

ఒకరోజు తన మిత్రున్ని ఇలా అడిగాడు.

"నువ్వు ప్రతిరోజూ ఇలా నీవు తెచ్చుకున్న ఆహారాన్ని వృథా చేయకుండా ఇంత చక్కగా తింటున్నావు కదా! మిగతావాళ్ళు నిన్ను ఎగతాళి చేస్తున్నా నీకు బాధ అనిపించదా? "దానికి ఈ అబ్బాయి ఇలా సమాధానం ఇచ్చాడు.

"ఏదో వారికి తెలియకుండా నన్ను ఎగతాళి చేస్తున్నారు. నాకేం బాధలేదు.

ఇక నేను అలా తినడానికి కారణం చెప్పనా? అలా తినడం అన్నది

నా తల్లిదండ్రులకు నేను ఇచ్చే మర్యాదకు చిహ్నాం. అమ్మ ఉదయాన్నే

లేచి నాకు ఇష్టమైన పదార్థాలను వండి ప్రేమతో బాక్స్ లో పెట్టి పంపిస్తుంది,

వండటానికి కావలసిన వస్తువులను నాన్న ఎంతో కష్టపడి సాయంత్రానికి తెస్తాడు. ఇద్దరి ప్రేమతో పాటు వారి కష్టంకూడా నా భోజనంలో ఉంది.

అలాంటప్పుడు నేను ఒక్క మెతుకును వృథా చేసినా వారికి అగౌరవ పరచినట్లే!

అంతేకాదు ఒక రైతు తన చెమటను చిందించి పంటను పండిస్తాడు.

అతన్ని కూడా నేను అవమానపరిచినట్లే కదా! అందుకే నేను ఎవరు నవ్వుకున్నా ఒక్క మెతుకును కూడా వ ృథా చేయను .అంతేకాదు ఎంతోమందికి

రెండుపూటలా కడుపునిండా అన్నం దొరకడం లేదు. నాకు దొరికింది. నా తల్లిదండ్రుల

పుణ్యమా అని. అమ్మ ఎప్పుడూ చెపుతుంది. ఆహారాన్ని వృథా చేయకూడదని " అని చాలా చక్కగా చెప్పాడు.

నేర్చుకోవాలని మనసు ఉంటే చాలు చిన్న పిల్లల నుంచి కూడా

చాలా నేర్చుకోవచ్చు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఆచరించవలసిన అవసరం ఎంతైనా ఉంది కదా! ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇలాంటివి చెప్పి వారిలో ఆలోచనా శక్తిని పెంచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# 1 నుంచి కొత్త పింఛన్ల పంపిణీ

### డీఆర్‌డీఏ పీడీ సాయిబాబు

**గుంటూరు :** జిల్లాలో ఏప్రిల్ 1 నుంచి 31వేల 634 మందికి కొత్త పింఛన్లు పంపిణీ చేయబోతున్నట్లు డీఆర్‌డీఏ పీడీ సాయిబాబు తెలిపారు. జన్మభూమిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త పింఛన్‌లను మంజూరుచేసింది. జిల్లాలో 31,634 మందికి రూ.3.16 కోట్లు అదనంగా పింఛన్ సొమ్ము ప్రభుత్వం విడుదల చేసింది. ఏప్రిల్ 1 నుంచి లబ్ధిదారులకు రూ.45కోట్ల 24 లక్షల 99వేల పింఛన్ సొమ్మును పంపిణీ చేయబోతున్నట్లు పీడీ సాయిబాబు వివరించారు. జిల్లాకు ప్రభుత్వం 35 వేల కొత్త పింఛన్‌లను మంజూరు చేసింది. పింఛన్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి 31,634 మంది లబ్ధిదారులను ఎంపికచేశారు. 2,900మంది దరఖాస్తుల పరిశీలిన ఇంకా పూర్తి కాలేదన్నారు. ఏప్రిల్1 ఆదివారం,2 వార్షిక ముగింపు సందర్భంగా బ్యాంక్‌లు పనిచేయవు కనుక మున్సిపల్ కమిషనర్‌లు, ఎంపీడీవోలు ఈనెల 31న బ్యాంక్‌ల నుంచి పింఛన్ సొమ్ము డ్రాచేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో 4 లక్షల 7 వేల 599 మంది పింఛన్ అందుకోబోతున్నట్లు సాయిబాబు తెలిపారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని పింఛన్‌ల పంపిణీకి అధికారులు చల్లటి ప్రాంతాన్ని ఎంపికచేసుకోవాలని సూచించారు. పింఛన్ కోసం వచ్చే లబ్ధిదారులకు తాగునీటిని అందుబాటులో ఉంచాలని పంచాయితీ కార్యదర్శులు, పింఛన్ పంపిణీ చేసే ఉద్యోగులకు డీఆర్‌డీఏ పీడీ సాయిబాబు స్పష్టమైన ఆ దేశాలు ఇచ్చారు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో **500, 1000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :**9440662699**

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో **500, 1000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : **9908244333**

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో **500, 1000, 2000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:**9440662699**

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) టైలర్స్
ఫోన్ **9440307123**

**పి.యల్.సి.బి డెవలపర్స్**
అమరావతి రాజధాని ప్రాంతంలో ఇళ్ల స్థలములు కావలసిన వారు సంప్రదించండి
ఫోన్ : **9440662699**

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : **9553023388**

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రెడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : **9640811333**

**రాయపూడి**
చంద్రిక ట్రెడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : **9908073516**

**రాయపూడి**
రియల్‌ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : **9848442436**

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ **9848021898**

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌టైలర్స్
ఫోన్ : **9492470426**

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : **9985853188**

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : **9848407935**

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : **9581500500**

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :**9247171083**

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : **9603990791**

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్,
డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : **9177219900**

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : **9440421580**

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : **9849122788**

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ.ఎన్‌టి
డా॥ రెహమాన్
ఫోన్ : **0866-2475087**

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్
డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:**0866-2436647**

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద
డా॥ విశ్వనాథ్
ఫోన్ :**90329 90138**

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో **500, 1000, 2000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : **9440662699**

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో **500, 1000, 2000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : **9908244333**

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో **500, 1000, 2000** గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : **9440662699**

**గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.**

**- మేనేజర్**

**ప్రకటనలకు సంప్రదించండి 9440662699**


# బతకలేం... చావటానికి అనుమతించండి

- మద్దతు ధర, తగిన పరిహారంలేదు
- గవర్నరుకు 91 మంది మాహారాష్ట్ర రైతుల విజ్ఞప్తి



**ముంబై :** అన్నదాత రైతన్నకు బతకడం కష్టమైపోతోంది. పటంలు సరిగా పండక పెట్టిన పెట్టుబడి సైతం రాక అప్పుల ఊబిలో కూరుకుపోయి జీవర్మరణ సమస్యను ఎదుర్కొంటుండగా మరో పక్క పాలకులు అభివృద్ధి పేరుతో వారి భూములను లాక్కుని సరైన పరిహారం అందించడంలేదు. దీనితో వారి బలవన్మరణమే గతిఅవుతోంది. పంటలకు కనీస మద్దతు ధర లభించకపోవడం, భూములకు తగిన పరిహారం లభించకపోవడంతో దిక్కుతోచని స్థితిలో మహారాష్ట్రకు చెందిన 91రైతులు కారుణ్య మరణానికి అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. మహారాష్ట్రలోని బుల్‌ధానాకు చెందిన దాదాపు 91 మంది రైతులు సోమవారం మహారాష్ట్ర గవర్నరు సీహెచ్ విద్యాసాగరరావు, సబ్ డివిజనల్ ఆఫీసు (ఎస్‌డీఓ)కు ఒక లేఖను సమర్పించారు. కారుణ్య మరణాలకు అనుమతించాలని ఆ లేఖలో రైతులు అభ్యర్థించారు. తాము పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లభించడంలేదని, జాతీయ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సేకరించిన తమ భూములకు తగిన పరిహారం అందలేదని ఆ లేఖలో రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువచ్చేందుకు ఇటీవల మహారాష్ట్రలో రైతులు మహా పాదయాత్ర నిర్వహించారు. దాదాపు 30 వేల మంది రైతులు నాసిక్‌లోని సీబీఎస్ చౌక్ నుంచి 180 కిలోమీటర్లు నడిచి ముంబయి ఆజాద్ మైదానానికి చేరుకున్నారు. రైతుల సమస్యలు పరిష్కరిస్తామని ఆ నాడు ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రైతుల అసెంబ్లీ మట్టడి కార్యక్రమాన్ని విరమించారు. రైతులు ఇతర డిమాండ్లతో పాటు రుణాలు పూర్తిగా మాఫీ చేయాలని కోరారు. రైతుల డిమాండ్లను తాను సానుకూలంగా పరిశీలించి పరిపూర్తి చేస్తానని ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ హామీ ఇచ్చారు. వివిధ సమస్యలపై రైతులతో చర్చించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## ఇసుక మాఫియాపై పీఎంఓకు ఫిర్యాదు

**లేఖ రాసిన రాజేంద్రసింగ్**



**న్యూఢిల్లీ :** ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియాపై వాటర్ మెన్ ఆఫ్ ఇండియా, రామన్ మెగసెసే అవార్డు గ్రహీత డా. రాజేంద్ర సింగ్ ప్రధాన మంత్రి కార్యాలయం (పీఎంఓ)కు లేఖ రాశారు. అధికార టీడీపీ నేతల అండతో ఏపీలో ఇసుక మాఫియా రెచ్చిపోతోందని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. 'కృష్ణ' గోదావరిలో యథేచ్ఛగా యంత్రాలతో ఇసుక తవ్వకాలు జరుగుపు తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే దాడులు చేస్తున్నారు. వాళ్లు చేతుల్లో ఆయుధాలుంటున్నాయి. పోలీసుకు ఫిర్యాదు చేసినా ఫలితం ఉండడం లేదని, ఇసుక మాఫియాతో అన్ని స్థాయిల అధికారులు ముమ్మక్కు అయ్యారని, అక్రమ తవ్వకాలతో కోట్ల రూపాలయ ప్రజాధనం దుర్వినియోగం అవుతోందని, టీడీపీ నేతల అరాచకాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, అటవీశాఖతో దర్యాప్తే చేయించాలి' అని రాజేంద్ర సంగ్ ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు.


## ఆధార్ గడువు జూన్ 30



**న్యూఢిల్లీ :** సంక్షేమ పథకాలు తదితరాలకు ఆధార్‌ను అనుసంధానం చేయవలసిన గడువును మార్చి31నుంచి జూన్ 30వరకు కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ ఆఫీస్ మెమోరాండంలో గడువు పొడిగింపును పేర్కొంది. బ్యాంకు ఎకౌంట్లు, మొబైల్ ఫోన్ నంబర్లకు ఆధార్ అనుసంధానం గడువును ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం తన తుదితీర్పు చెప్పేవరకు ఇప్పటికే నిరవధికంగా పొడిగించింది. బయోమెట్రిక్ పథకం తద్వారా చేసే చట్టాన్ని సనాలు చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై రాజ్యాంగ ధర్మాసనం విచారణ జరుపుతోంది.

# చరిత్రకు ఆనవాళ్లు.. బౌద్ధ స్తూపాలు

- పట్టించుకోని పాలకులు
- అభివృద్ధికి నోచని వైనం...



**నందిగామ :** బౌద్ధ స్థూపాలు... చరిత్రకు ఆనవాళ్లు.. వాటి ఆలనా..పాలనా పట్టించుకునే నాధుడే లేడు. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నామంటున్న పాలకులు... అలనాటి చరిత్రకు ఆనవాళ్లుగా మిగిలిన బౌద్ధ స్తూపాలను పట్టించుకోవటం లేదు. శ్రీ.శ రెండు, మూడు దశాబ్దాల నాటి బౌద్ధ స్థూపాల ప్రాముఖ్యతను నేటి తరానికి తెలపటంతో పాటు పర్యాటక అభివృద్ధికి కృషి చేయాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవటం లేదు. బౌద్ధ స్తూపాల వద్దకు వెళ్లేందుకు మార్గం కూడా సరిగా లేకపోవటంతో అడపాదడపా వచ్చే పర్యాటకులు కూడా ఆ వైపు చూడటం లేదు. పర్యాటకులు రంగ అభివృద్ధిపై మన పాలకులకు ఉన్న చిత్తుశుద్ధికి నిదర్శనం ఈ స్థూపాలు.

**నాటి చరిత్రకు ఆనవాళ్లు....**

వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో 2006లో పురావస్తు శాఖ అధికారుల తవ్వకాలలో క్రీ.శ రెండు, మూడు శతాబ్దాలకు చెందిన బౌద్ధ స్తూపాలు బయటపడ్డాయి. అప్పటి నుండి వీటిని ప్రభుత్వం కానీ, ప్రభుత్వాధికారులు కానీ పట్టిచుంకోకపోవటంతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక అలనాటి చరిత్రకు ఆనవాళ్లుగా మాత్రమే మిగిలిపోయాయి. ఒక కాపలాదారుని నియమించటం మినహా ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.

**అభివృద్ధికి ఆమడ దూరం....**

పర్యాటకులను ఎంతగానో ఆకట్టుకునే బౌద్ధ స్తూపాలు ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. అల్లూరు గ్రామం నుండి సుమారు అర కిలోమీటరు దూరంలో ఉన్న ఈ స్తూపాలను చేరుకునేందుకు కనీసం రోడ్డు మార్గం కూడా లేకపోవటంతో పర్యాటకులు వీటి వద్ద కంప, పిచ్చి చెట్లతో చిన్నపాటి అడవిని తలపిస్తుండటంతో విష జంతువులకు ఆలవాలంగా మారింది. కనీసం తాగునీరు, నీడ వంటి సౌకర్యాలు కూడా లేకపోవటంతో అక్కడకు వెళ్లేందుకు ఎవరూ ఆసక్తి చూపటం లేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

**పట్టించుకోని ప్రభుత్వం....**

రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం శతాబ్దాల చరిత్ర కలిగిన బౌద్ధ స్తూపాలను పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాటి తరం వారికి తెలపాల్సిన ప్రభుత్వం ప్రభుత్వాధికారులు కనీసం ఆ దిశగా చర్యలు తీసుకోవటం లేదని విమర్శలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామంలో ఉన్న బౌద్ధ స్థూపాలను పర్యాటకులు ఆకర్షించేలా అభివృద్ధి చేయాలని గ్రామస్తులు, పలువురు పర్యాటకులు కోరుతున్నారు.

నీతిమంతులను జ్ఞాపకము చేసుకొనుట
ఆశీర్వాదకరము సామె. 10:7

# జ్ఞాపకార్ధకూడిక




మా తల్లిగారైన **పప్పుల వెంకటరత్నం** గారి
ప్రథమ వర్థంతి సందర్భంగా, ఏప్రిల్ 6న (శుక్రవారం)
ఉదయం 11 గంటలకు మా స్వగృహమందు జ్ఞాపకార్ధకూడిక జరుగును
రాయపూడి, తుళ్ళూరు (మం). గుంటూరు (జిల్లా)

**కుమారులు -కోడళ్ళు, కుమార్తెలు- అల్లుళ్ళు,**
**మనుమలు- మనుమరాళ్ళు**

Printed & Published by Shri Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor Shri Pattan Hussain Khan. RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : info@rajadhanivartalu.com